క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా బంద్

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని 11కేవీ బంగల్‌పేట్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ రవి ఒక ప్రకటనలో తెలిపారు. మోచిగల్లీ, బుధవారపేట్, గాంధీచౌక్, కబూతర్ కమాన్ ప్రాంతాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అనాథలకు అండ



నగదు అందిస్తున్న ఆంజనేయులు

లోకేశ్వరం: మండలంలోని పుస్పూర్ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మారిన శ్రావణి, నాగమణిని మంగళవారం మా అమ్మ–నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు సమకూర్చిన రూ.12,500 నగదును చైర్మన్ ఆంజనేయులు అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ సెంగెం నర్సన్న, గన్ను నర్సారెడ్డి ఉన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ

తానూరు: మండల కేంద్రంలోని భవిత విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం దివ్యాంగులైన 20 మంది విద్యార్థులకు ఫిజియోథెరపీ చేసినట్లు ఫిజియోథెరపిస్ట్ శ్రీనివాస్ తెలిపారు. ఐఆర్‌టీ భూమన్న, రాము సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా అరవింద్



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న సభ్యులు

కుభీర్: పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా లింగాల అరవింద్, ప్రధాన కార్యదర్శిగా సిందే దత్త్రాతి పటేల్ ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి.రమణరావు అన్నారు. మంగళవారం కుభీర్ ఉన్నత పాఠశాలలో పీఆర్టీయూ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పీఆర్టీయూ పోరాటంతోనే ఉద్యోగ, ఉపాధ్యాయుల బదిలీలు జరిగాయని పలువురు పేర్కొన్నారు. చంద్రకాంత్, సంగి రాజేశ్వర్, గడపాలే దత్త్రాతి తదితరులు ఉన్నారు.

'గుడుంబా తయారీకి సరుకు అమ్మొద్దు'

కడెం: నిషేధిత గుడుంబా తయారీకి ముడి సరుకును అమ్మినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ అబ్దుల్ రజాక్ అన్నారు. మంగళవారం కడెంలో ఇటీవల సీజ్ చేసిన గు డుంబా ముడి సరుకు నల్ల బెల్లంను దూర ప్రాంతంలో పడేసేందుకు ట్రాక్టర్‌లో తరలించారు. అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

కుంటాల: మండల కేంద్రంలోని శివారులో సోమవారం రాత్రి పేకాట స్థావరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సీహెచ్. భాస్కరాచారి తెలిపారు. వారి నుంచి రూ.4,100 నగదు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. పేకాట ఆడుతున్నవారి సమాచారం తెలిస్తే 87126 59536 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్సై సూచించారు.

పనితో ఉద్యోగులకు గుర్తింపు



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కృష్ణారావు

భైంసాటౌన్: అంకితభావంతో పని చేస్తే ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుందని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణారావు అన్నారు. ఇటీవల రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పల్సికర్ శ్రీనివాస్‌ను మంగళవారం పట్టణంలోని తన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం జూనియర్ లెక్చరర్‌గా పదోన్నతి పొందిన మైనారిటీ గురుకుల ఉపాధ్యాయుడు గంధం సాయినాథ్‌ను కలిసి సన్మానించారు. ప్రిన్సిపాల్ జబ్బార్, రవి జాదవ్, సుధాకర్, విఠల్ రెడ్డి, రాజేశ్వర్, శ్రీధర్, అజయ్, భూమేశ్, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి, చింతల్‌చాంద, మునిపెల్లి గ్రామాల్లో మంగళవారం బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ అడ్వాల రమేశ్ మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం బీజేపీలో సభ్యులుగా చేరాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సభ్యత్వ నమోదు మండల కన్వీనర్ గోవర్ధన్, సభ్యత్వ కోకన్వీనర్లు చందూరెడ్డి, రంజిత్, శ్రీధర్‌రెడ్డి, సురేశ్, రవీందర్‌గౌడ్, నాందేవ్, వెంకట్‌రెడ్డి, రాజు, ముత్యం, రవి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధురాలు ఐలమ్మ

- ఊరూరా నివాళులర్పించిన నాయకులు



నిర్మల్‌లో ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, కమిషనర్ రాజు



నర్సాపూర్(జి)లో ఐలమ్మ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న రజకసంఘం సభ్యులు



సోన్‌లో ఐలమ్మ విగ్రహం వద్ద నాయకులు



ముధోల్‌లో..



లోకేశ్వరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



కుంటాలలో..



తానూరు : నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్‌టౌన్: రజాకార్లతో పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. మంగళవారం ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కమిషనర్ సీవీఎస్ రాజు, కౌన్సిలర్లు ఆడప పోశెట్టి, బిట్లింగ్ నవీన్, నరేందర్, ఇమ్రాన్ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగారెడ్డి, మేకల అశోక్, నరేశ్, నరసయ్య, శ్రీనివాస్, బాలకృష్ణ, అమృత్, రాజు, మారుతి, రమణ, పోశెట్టి పాల్గొన్నారు.

మామడ: మండలంలోని మామడ, కొరిటికల్ గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఎంపీడీఓ గంగాసాగర్‌రెడ్డి, రజక సంఘం నాయకులు రాజేశ్వర్, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలో రజకసంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. రజక సంఘం అధ్యక్షులు కోట్ల శ్యామ్, మున్నూరు కాపు సంఘం తాలుకా అధ్యక్షుడు రోళ్ల రమేశ్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, పోతన్న, బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, రమేశ్, మోహన్, శ్రీనివాస్, క్యాసర్ గంగాధర్, సభ్యులు భీమన్న, రమేశ్ భోజన్న తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలో రజకసంఘం సభ్యులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు పోశెట్టి రవి, శ్రీనివాస్, సాయేందర్, శ్రీధర్, రాజేశ్వర్, లక్ష్మణ్, పీరాజి, రవి, రాజేశ్వర్, ముత్యం, గంగన్న, పోశెట్టి, భూమన్న పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండల కేంద్రంతోపాటు హవర్గా, రాజూర, లోకేశ్వరం, రాయపూర్‌కాండ్లీ, కన్కపూర్ తదితర గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. కపిల్, గంగాధర్, నరేశ్, విఠల్, శ్రీనివాస్, భోజారాం, మోహన్, శంతన్, హరీశ్, భోజన్న, భూమన్న తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లో తెలంగాణ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రజక సంఘం నాయకులు, పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలో పలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం వద్ద ఐలమ్మ గద్దె వద్ద వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్, రజక సంఘం నాయకులు బాబు, రాందాస్, ముత్యం, లక్ష్మి, గంగామణి, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు ఉన్నారు.

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్, వీడీసీ అధ్యక్షుడు ఉత్తం బాలేరావ్, సొసైటీ వైస్ చైర్మన్ నాగనాథ్, బాబు, నగేశ్, సాయినాథ్, ముత్యం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర రోడ్డు పరిశీలన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర నిర్వహించే రోడ్డును మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, విద్యుత్ అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రమాదకర విద్యుత్ తీగలు, స్తంభాలను సరి చేసి కొత్తవి ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ సీవీఎస్ రాజు, కౌన్సిలర్లు సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు

కుంటాల: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వైద్యుడు మతిన్ పేర్కొన్నారు. ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో మంగళవారం కుంటాల ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కంటిపరీక్షలతో పాటు ఇతర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, కంటి వైద్యులు సురేశ్, ఫార్మసిస్ట్ గౌతమి, ఏఎన్ఎం రమాదేవి ఉన్నారు.

గురుకుల పాఠశాలల్లో స్పాట్ ప్రవేశాలు

సోన్: జిల్లాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికలు, బాలుర గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతుల వరకు స్వల్ప సంఖ్యలో ఖాళీగా ఉన్న సీట్లకు తక్షణ ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సాంఘీక సంక్షేమ గురుకుల సమన్వయ అధికారి, పోచంపాడ్ ప్రిన్సిపాల్ ఆర్.ప్రశాంతి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హులైన ఎస్సీ విద్యార్థులు ఈనెల 12న ఉదయం నిజామాబాద్ జిల్లాలోని ధర్మారం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో సంప్రదించాలని కోరారు. ఆయా తరగతుల్లో ప్రవేశాల కోసం సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించిన వీటీజీ సీఈటీ, బీఎల్‌వీసీఈటీ–2024 పరీక్ష హాల్‌టికెట్, సీటు కేటాయింపు ధ్రువపత్రం సమర్పించాలన్నారు. సీటు కేటాయింపు, అదేరోజు మెరిట్ ప్రాతిపదికన ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు.

గణేశుడి మండపాల్లో ప్రత్యేక పూజలు



భోసిలో కర్రవినాయకుడి దర్శనానికి బారులు తీరిన భక్తులు



అంబకంటిలో ఆకట్టుకుంటున్న గణపయ్య



ఖానాపూర్‌లో పూజలు చేస్తున్న సీఐ సైదారావు

తానూరు: మండలంలోని భోసిలో నెలకొల్పిన వరసిద్ధి వినాయకుడిని దర్శించుకునేందుకు భక్తులు మంగళవారం బారులు తీరారు. తెలంగాణతో పాటు మహారాష్ట్రలోని పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

13న సంతాన ఫల పూజలు..

భోసి కర్రవినాయకుని ఆలయ ఆవరణలో ఈనెల 13న శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు సంతాన ఫలపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు నాగనాథ్, అధ్యక్షుడు బూసి మురళి ఓ ప్రకటనలో తెలిపారు. 99893 04070, 96063 35568 నంబర్లలో సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ఆకట్టుకుంటున్న గణనాథుడు..!

కుంటాల: మండలంలోని ఆయా గ్రామాల్లోనవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. అంబకంటిలో మున్నూరు సంఘ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయకుడు ఆకట్టుకుంటున్నాడు. వ్యవసాయం చేస్తున్న రైతు ఆకారంలో ఉన్న ప్రతిమను తిలకించేందుకు భక్తులు తరలివస్తున్నారు.

ఖానాపూర్: పట్టణంలోని బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మంగళవారం కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. దీనికి సీఐ సైదారావు, ఎస్సై లింబాద్రి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కావలి సంతోష్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలి

- అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



పొట్టపెల్లిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

లక్ష్మణచాంద: గ్రామాల్లో పారిశుధ్య పనులు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. మండలంలోని రాచాపూర్, పొట్టపెల్లి(కే) గ్రామాల్లో మంగళవారం వారు పర్యటించారు. పంచాయతీ రికార్డులను పరిశీలించి డ్రై డే నిర్వహించాలని సూచించారు. గ్రామాల్లో ఫాగింగ్ చేపట్టి దోమలు నియంత్రించాలన్నారు. పొట్టపెల్లి(కే) ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పనులు చేపట్టిన శనిగారపు భూమేశ్ అదనపు కలెక్టర్‌ను కలిసి తమకు బిల్లులు ఇవ్వడం లేదని వివరించారు. స్పందించిన ఆయన వారం రోజుల్లో బిల్లులు చెల్లించాలని ఎంపీడీవో రాధను ఆదేశించారు. ఈనెల 12న నిర్మల్‌లో నిర్వహించే పరికరాల పంపిణీకి మండలంలోని వివిధ గ్రామాల్లో అర్హులైన దివ్యాంగులు హాజరయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో రాధ, ఎంపీవో అమీర్ ఖాన్, ఏపీవో ప్రమీల, పంచాయతీ కార్యదర్శి రాజువర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక కేంద్రం సందర్శన..

ఖానాపూర్: అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసేందుకు మండలంలోని సత్తనపల్లి రైతు వేదికలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ సందర్శించారు. ఖానాపూర్, కడెం, పెంబి, దస్తురాబాద్ మండలాలకు చెందిన దివ్యాంగులతోపాటు ట్రాన్స్‌జెండర్లు ఈ శిబిరంలో ఉపకరణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పలువురు దివ్యాంగుల వద్ద యూడీఐడీ కార్డు ధ్రువీకరణపత్రం లేకపోవడంతో చాలా మంది దరఖాస్తు చేయకుండానే వెనుదిరిగారు. మంగళవారం 295 దరఖాస్తులు రాగా, 245 మంది అర్హులున్నట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, డీఎల్పీవో రమేశ్, ఎంపీడీవోలు సునీత, రమాకాంత్, సీడీపీవో సరిత, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆదివాసీలపై కేసులు ఎత్తివేయాలి'



మాట్లాడుతున్న సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్

నిర్మల్‌టౌన్: జైనూరు ఘటనలో ఆదివాసీలపై దాడులు సరికాదని.. వారిపై నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పి.శంకర్ అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీ మహిళలపై అత్యాచారాలు, భూ ఆక్రమణలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కడెం మండలం ధర్మాజీపేట్‌లో జరిగిన ఘటనలోనూ నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆ సంఘం ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భీముడు, నర్సయ్య, భోజన్న, సంతోష్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నిర్మల్‌టౌన్: గణేశుడి మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్మల్ అగ్నిమాపకశాఖ అధికారి శివాజీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని గణేశుడి మండపాల వద్ద ఫైర్ సేఫ్టీపై విన్యాసాలు ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ మండపాల ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాలను మూసివేయవద్దన్నారు. తప్పనిసరిగా రెండు డ్రమ్ముల నీరు, బకెట్లు, ఇసుకను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఇందులో అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

న్యాస్ మోడల్ పరీక్ష పరిశీలన

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ఈద్గా పాఠశాలలో మంగళవారం నిర్వహించిన జాతీయ సాధన సర్వే పరీక్ష(న్యాస్) మోడల్ టెస్ట్‌ను డీఈవో రవీందర్‌రెడ్డి పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో మోడల్ టెస్టు 3, 6, 9వ తరగతి విద్యార్థులకు నిర్వహించినట్లు తెలిపారు. హెచ్ఎం నీరజారాణి, ఉపాధ్యాయుడు వెంకటరమణ ఉన్నారు.

కల్లూర్ ఉన్నత పాఠశాలలో..

కుంటాల: ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా పద్ధతులు, అభ్యాసనంలో మార్పులు తీసుకురావాలని న్యాస్ జిల్లా ప్రత్యేక అధికారి నర్సయ్య పేర్కొన్నారు. కల్లూర్ ఉన్నత పాఠశాల, కుంటాల ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన న్యాస్ మాదిరి(మ్యాక్) పరీక్షలను పర్యవేక్షించారు. ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్ ప్రసాద్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ముధోల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన ఎన్ఏఎస్ అభ్యాసన పరీక్షను ఎంఈవో మైసాజీ పరిశీలించారు. వారి వెంట సిబ్బంది ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆర్టీసీ సేవలపై అవగాహన

ఖానాపూర్: మండలంలోని సత్తనపల్లిలో మంగళవారం ఆర్టీసీ సేవలపై విలేజ్ బస్ ఆఫీసర్ టీవీ రమణ అవగాహన కల్పించారు. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు తక్కువ ధరలకే బస్సుసేవలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. గమ్యం యాప్ ద్వారా బస్సు లొకేషన్ తెలుసుకోవద్దని వివరించారు. రమేశ్‌రెడ్డి, సాయారెడ్డి ఉన్నారు.

కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో సమావేశం

తానూరు: వర్షాల నేపథ్యంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా దృష్టి సారించాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. ఎంపీవో నసీరుద్దీన్, సూపరింటెండెంట్ వేణుగోపాల్, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

దస్తురాబాద్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మంగళవారం దస్తురాబాద్‌లో గ్రామ సమాఖ్య సంఘం సభ్యులు ఎంపీడీవో రమేశ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఏపీఎం గంగన్న, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సీసీ రతిలాల్, బలరాం, అంగన్‌వాడీ టీచర్లు సుగుణదేవి, రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: పరిసరాల్లో నిల్వనీటిని పారబోయాలని ఆరోగ్య విస్తరణాధికారి హరి కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని పార్‌పెల్లి పంచాయతీలోని పార్‌పెల్లితండాలో ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో డ్రై డే నిర్వహించారు. ఆరోగ్య కార్యకర్త శివకృష్ణ గౌడ్, కల్యాణి, ఆశాలు రమ, గంగామణి, కళ తదితరులు పాల్గొన్నారు.

తానూరు: రోగాల బారిన పడకుండా పరిసరాల, వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ సూచించారు. డ్రైడేలో భాగంగా మండలంలోని హిప్నెల్లితండా గ్రామంలో పర్యటించారు.

కుంటాల: డ్రై డేలో భాగంగా కుంటాలలో ఎంపీడీవో ఎంఏ రహీం డ్రమ్ములు, టైర్లు, పాత్రల్లో నిల్వ నీటిని పారబోయించారు. కార్యదర్శి రాజాబాపు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

లోకేశ్వరం: కష్టాలను విద్యార్థులు ధైర్యంగా ఎదుర్కోవాలని లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గౌతమ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా పలు అంశాలపై అవగాహన కల్పించారు. వెంటేశ్వర్లు, విఠల్, ప్రమీలరాణి, నవీన్, మహేందర్, సాయినాథ్, హరీశ్, ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుంటాల: సమస్యలను విద్యార్థులు ధైర్యంగా ఎదుర్కోవాలని ప్రిన్సిపాళ్లు గట్టుపల్లి శ్రీనివాస్, సాయిలు పేర్కొన్నారు. మండలంలోని కల్లూరు వాసవి కళాశాలలో విద్యార్థులకు ఆత్మహత్యల నివారణపై సెమినార్ నిర్వహించారు. కరస్పాండెంట్లు జానకీరాం, హరిప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంబులెన్సులు అందుబాటులో ఉంచాలి

భైంసాటౌన్: నియోజకవర్గంలో సరిపడా 108 అంబులెన్స్‌లు లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని ఖత్‌గాం మాజీ సర్పంచ్ దెగ్లూర్ రాజు తదితరులు పేర్కొన్నారు. అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని మంగళవారం తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్డీవో కోమల్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఏడు మండలాలకు మూడు అంబులెన్స్‌లు మాత్రమే ఉన్నాయన్నారు. నిమ్మ సురేశ్, సురేశ్, కె.పోశెట్టి, భూమన్న, రాందాస్, ఓమేశ్వర్, సాయినాథ్, సంతోష్ ఉన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



షాపు వద్ద డీఆర్డీవో విజయలక్ష్మి

ముధోల్: మహిళలు బ్యాంకు ఇస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వరలక్ష్మీ మహిళా సంఘానికి చెందిన సభ్యురాలు సిరిగిరి సాయాబాయి మహిళా శక్తి పథకం కింద రూ. 3లక్షలతో ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ షాపును డీఆర్డీవో ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో డీపీఎం సాయిప్రసాద్, ఏపీఎం గురుచరణ్, సాయిప్రసాద్, ప్రసాద్, ఏపీవో శిరీష, సీసీ గోదావరి, బీజేపీ మండలాధ్యక్షుడు పోతన్న, మాజీ ఎంపీటీసీ పోతన్నయాదవ్, దేవోజీ భూమేశ్, నాయకులు రమేశ్, శ్రీనివాస్, స్వయం సహాయక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

లక్ష్మణచాంద: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సోన్ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గణేశుడి మండపాల నిర్వాహకులు, యువకులు, శాంతి కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడారు. నిమజ్జనం రోజు భారీ డీజేలు, స్పీకర్లు పెట్టవద్దని పేర్కొన్నారు. ఎస్సై సుమలత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నర్సాపూర్ (జి): మండలంలోని టెంబుర్నిలో మంగళవారం రాత్రి గణేశుడి మండపాల నిర్వాహకులు, గ్రామస్తులకు నిర్మల్‌రూరల్ సీఐ రామకృష్ణ పలు అంశాలపై అవగాహన కల్పించారు. మండపాల వద్ద 24 గంటలు కాపలా ఉండాలని.. షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై హన్మాండ్లు, ఏఎస్సై మాన్‌సింగ్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

వికసిత్ భారతే బీజేపీ లక్ష్యం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి

నిర్మల్‌చైన్‌గేట్: వికసిత్ భారతే బీజేపీ లక్ష్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు అంజుకుమార్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో వీధి వ్యాపారులకు మంగళవారం పార్టీ సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ భద్రత, సామాన్య ప్రజలకు అంత్యోదయ ఫలాలు అందించడం బీజేపీతోనే సాధ్యమన్నారు. 18 రకాల చేతి వృత్తుల వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా శిక్షణ ఇస్తూ రూ.3 లక్షల వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ముద్ర యోజన ద్వారా యువ పారిశ్రామికవేత్తలకు రూ.20 లక్షల వరకు రుణాలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, పట్టణ అధ్యక్షుడు సాధం అరవింద్, సభ్యత్వ నమోదు కన్వీనర్ కమల్ నయన్, పలువురు నాయకులు చిన్నయ్య గురుస్వామి, నరేష్, జుట్టు రమేశ్, రాజు పాల్గొన్నారు.

రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



వరి పంటను పరిశీలిస్తున్న అధికారులు

సోన్: భారీ వర్షాలు, వాతావరణంలో మార్పుల నేపథ్యంలో వరి పంటను చీడపీడలు ఆశించే ప్రమాదం ఉందని.. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం సోన్‌లో వరి పొలాలను వ్యవసాయాధికారులు పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. కాండం తొలుచుపురుగు సోకే ప్రమాదం ఉందని.. దీని నివారణకు రెండు గ్రాముల హైడ్రోక్లోరైడ్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏఈవోలు ఉమమహేశ్వరి, ప్రగతి, అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.